## టీ హబ్‌లో వెబ్ 3 టెక్నాలజీపై బూట్ క్యాంప్

సిటీబ్యూరో, అక్టోబర్ 29 (నమస్తే తెలంగాణ) : కొత్తగా అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీలపై పూర్తి స్థాయిలోఅవగాహన కల్పించేందుకు టీ హబ్ ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నది. తాజాగా మూడవ తరం ఇంటర్‌నెట్‌గా పిలిచే వెబ్ 3 టెక్నాలజీపై రెండు రోజులుగా టీ హబ్‌లో నిపుణులతో ప్రత్యేక సదస్సు చేపట్టారు. బ్రాడ్ రిడ్జ్ కంపెనీ సహకారంతో వెబ్ 3 టెక్నాలజీ నిపుణులతో పలు అంశాలపై చర్చించారు. స్టార్టప్ నిర్వాహకులతో పాటు విద్యార్థులు, వెబ్ డెవలప్‌మెంట్‌పై పనిచేస్తున్న వారిని భాగస్వామ్యం చేస్తూ వెబ్ 3 బూట్ క్యాంపును నిర్వహించామని టీ హబ్ ప్రతినిధి తెలిపారు. రెఫీ ఇండియా ప్రతినిధి ప్రణవ్ ఖన్నా, గ్రాఫ్ ప్రొటోకాల్ నుంచి ప్రణవ్ మహేశ్వరి, బిల్డర్స్ ట్రైబ్ నుంచి పరీణ్ లాటియాలు బూట్ క్యాంపులో పాల్గొని వెబ్ 3 టెక్నాలజీపై అవగాహన కల్పించారని తెలిపారు.

# ఎన్నికల ఏర్పాట్లు పూర్తి చేయాలి

కుత్బుల్లాపూర్ డీఆర్పీ సెంటర్‌ను పరిశీలించిన కలెక్టర్ గౌతమ్



ఎన్నికల జాబితా పత్రాలను పరిశీలిస్తున్న కలెక్టర్ గౌతమ్

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 29 : ఎన్నికలకు కావాల్సిన ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని, నిర్వహణలో ఎలాంటి అలసత్వం వహించరాదని మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ అధికారులకు సూచించారు. ఆదివారం అల్వాల్‌లోని లయోల కళాశాలలోని కుత్బుల్లాపూర్ డీఆర్పీ కేంద్రాన్ని సందర్శించి డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్, స్ట్రాంగ్‌రూమ్, పోలింగ్ కేంద్రంలో పార్కింగ్, పోస్టల్ బ్యాలెట్ శిక్షణ, భోజన వసతులు తదితర వివరాలను కుత్బుల్లాపూర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి పులి సైదులును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆర్‌ఓ కార్యాలయంలో నామినేషన్లు, కాల్‌సెంటర్, వివిధ యాప్‌లను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఆర్‌ఓ, ఏఆర్‌ఓలతో ఫారం 6, 7, 8 పోస్టల్ బ్యాలెట్ 12(డి)కి డిస్పోజల్‌కు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలో మొత్తం 6.69 లక్షల మంది ఓటర్లు ఉన్నారని, 589 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని, దుండిగల్, కొంపల్లి, నిజాంపేట్, బాచుపల్లి, గాజులరామారం, కుత్బుల్లాపూర్ ప్రాంతాల్లో తొమ్మిది మంది ఏఆర్‌ఓలు తమ విధులను నిర్వర్తిస్తున్నారని కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో అన్ని వసతులు కల్పించాలని, అధికారుల సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఆయన వెంట బాలానగర్ ఏసీపీ గంగారం, ఈఆర్‌ఓలు, ఏఆర్‌ఓలు, సిబ్బంది ఉన్నారు. ఈ నెల 3వ తేది వరకు 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు.

## ముగిసిన ఎమర్జెన్సీ మెడిసిన్ సదస్సు

సిటీబ్యూరో, అక్టోబర్ 29 (నమస్తే తెలంగాణ): సొసైటీ ఫర్ ఎమర్జెన్సీ మెడిసిన్ ఇండియా(సెమీ) తన ప్రతిష్టాత్మక సిల్వర్ జూబ్లీ వేడుకల్లో భాగంగా నిర్వహించిన మూడు రోజుల 'ఎమర్జెన్సీ మెడిసిన్ కాన్ఫరెన్స్–2023' ఆదివారం హెచ్‌ఐసీసీలోని నోవాటెల్‌లో ముగిసింది. సుమారు రెండు వేల మంది దేశ, విదేశీ వైద్య నిపుణులు పాల్గొని అత్యవసర వైద్య విధానాలపై కూలంకషంగా చర్చించారు. మూడు రోజుల పాటు జరిగిన ఈ సదస్సులో ఇస్రో చైర్మన్ ఎస్.సోమనాథ్, అపోలో హాస్పిటల్స్ గ్రూప్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీత రెడ్డి పాల్గొని కీలకోపన్యాసం చేశారు.

# ముగిసిన షోల్డర్ అండ్ ఎల్బో 7వ జాతీయ సదస్సు



### హాజరైన 300మంది వైద్యనిపుణులు

సిటీబ్యూరో, అక్టోబర్ 29 (నమస్తే తెలంగాణ) : తెలంగాణ ఆర్థోపెడిక్ స్టేట్ అసోసియేషన్(టీఓఎస్‌ఏ) పర్యవేక్షణలో యశోద హాస్పిటల్, హైటెక్‌సిటీ డివిజన్‌లో నిర్వహించిన మూడు రోజుల షోల్డర్ అండ్ ఎల్బో 7వ జాతీయ సదస్సు విజయవంతంగా ముగిసింది. స్వదేశం నుంచే కాకుండా విదేశాల నుంచి దాదాపు 300మంది వైద్యనిపుణులు, పీజీ వైద్య విద్యార్థులు హాజరైన ఈ సదస్సులో భుజం, మోచేతి నొప్పి, వాటికి గల కారణాలు, సమస్యను నిర్ధారించే ఆధునిక వైద్య పద్ధతులు, అందుబాటులోకి వచ్చిన నూతన చికిత్సా విధానాలు తదితర అంశాలపై చర్చించారు. ప్రధానంగా షోల్డర్ అండ్ ఎల్బో సర్జరీస్, షోల్డర్ అండ్ ఎల్బో నొప్పితో బాధపడుతున్న రోగులకు అవగాహన కల్పించడం, అప్పర్‌లింబ్ సర్జరీస్‌పై చర్చించారు. ఇందులో షోల్డర్ మజిల్స్, షోల్డర్ కాంప్లెక్స్, ఫ్రాక్చర్స్, రీప్లేస్‌మెంట్, ఎల్బో ఫ్రాక్చర్స్, ఎల్బోకు సంబంధించిన సాధారణ గాయాలపై నిర్లక్ష్యం, సరైన చికిత్స తీసుకోకపోవడం వల్ల తీవ్రంగా మారడం, ఎల్బో ఆర్థోస్కోపి, ఎల్బో రీప్లేస్‌మెంట్ వంటి అంశాలపై కూడా చర్చించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఇలాంటి సదస్సుల వల్ల షోల్డర్ అండ్ ఎల్బో చికిత్స విధానంలో అందుబాటులోకి వచ్చిన ఆధునిక వైద్య పద్ధతులు, వైద్య పరికరాలు, కొత్త పరిజ్ఞానం, నూతన అధ్యయనాలు తదితర అంశాలను ఇచ్చిపుచ్చుకోవచ్చన్నారు. దీంతో వృత్తిపరంగా వైద్యులకే కాకుండా చికిత్స పరంగా రోగులకు కూడా మేలు జరగనున్నట్లు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ చైర్మన్ డా.అడ్ల దీప్తినందన్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ డా.జయ ప్రసాద్, జాయింట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డా.బి.చంద్రశేఖర్, ట్రెజరర్ డా.అమిత్‌రెడ్డి, విదేశాల నుంచి డా.రాధాకాంత్ పాండె, డా.అమిత్‌మోది, డా.హర్విందర్‌సింగ్, డా.అశిష్‌గుప్తా, డా.అమోల్ తంబె, డా.శంతను, డా.కపిల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## పాతబస్తీలో సైక్లింగ్ రైడ్

సిటీబ్యూరో, అక్టోబర్ 29 (నమస్తే తెలంగాణ): పాతబస్తీలో సైక్లింగ్ రైడ్ అలరించింది. హైదరాబాద్ సైక్లిస్టు గ్రూప్ ఆధ్వర్యంలో సుమారు 200మంది నగర సైక్లిస్టులు విభిన్న ప్రాంతాల నుంచి చార్మినార్‌కు ఆదివారం రైడ్‌గా వచ్చారు. సైక్లింగ్‌తోనే ఆరోగ్యమని.. సైక్లింగ్ వినియోగం పెరగాల్సిన అవసరం ఉన్నదని హెచ్‌సీజీ ఫౌండర్ నందనూరి రవీందర్ తెలిపారు. నవంబర్ 5న కశ్మీర్ టూ కన్యాకుమారి సైక్లింగ్ రైడ్‌కు శ్రీకారం చుట్టడంలో భాగంగా పోస్టర్ లాంచింగ్ కార్యక్రమం ఉంటుందని చెప్పారు.



## కూచిపూడి నాట్యాన్ని విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడు 'వెంపటి'

రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్త



కళాకారులతో వక్తలు

రవీంద్రభారతి, అక్టోబర్ 29 : కూచిపూడి నాట్యం తెలుగువారి వారసత్వ సంపదని, కూచిపూడి నాట్యాన్ని విశ్వవ్యాప్తంగా చేసిన మహనీయుడు పద్మభూషణ్ వెంపటి చినసత్యం అని తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్‌గుప్త అన్నారు. ఆదివారం రవీంద్ర భారతిలోని మెయిన్‌హాల్‌లో భారత్ ఆర్ట్స్ అకాడమీ ఏబీసీ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన పద్మభూషణ్ డాక్టర్ వెంపటి చినసత్యం మాస్టర్ జయంతి సందర్భంగా ''సిరి సిరి మువ్వలు'' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాట్యగురువులను ఘనంగా సత్కరించారు. భారత్ ఆర్ట్స్ అకాడమీ వరల్డ్ రికార్డు అధ్యక్షుడు లయన్ కేవీ రమణారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి కోలేటి దామోదర్‌గుప్త హాజరై ప్రసంగించారు. ఈకార్యక్రమంలో లలితారావు, ప్రముఖ నాట్యగురువు కామేశ్వరి, శ్రీనివాసరావు పతాంజలి, విజయలక్ష్మి, హర్షిత వియల్, రుక్మిణి పద్మావతి, మౌనికామణికంఠ, పసుమర్తి శేషుబాబు, ప్రముఖ నటి మలక్‌పేట శైలజ, చింతాశివాది, వేణుశ్రవణ్, నటి నిర్మల, నారాయణ తదితరులు పాల్గొన్నారు.


మన రాష్ట్రం మన పత్రిక

నమస్తే తెలంగాణ

Telangana Today

FOR LOCAL TO GLOBAL NEWS

పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు

ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.

| | | | |
|---|---|---|---|
| అబిడ్స్ | :9182777710 | ఉప్పల్ | :9182777697 |
| అమీర్‌పేట్ | :9182777684 | సికింద్రాబాద్ | :9182777694 |
| చిక్కడపల్లి | :9182777709 | కంటోన్మెంట్ | :9182777695 |
| చార్మినార్ | :9182777275 | కుత్బుల్లాపూర్ | :9182777682 |
| రాజేంద్రనగర్ | :9182777210 | కూకట్‌పల్లి | :9182777681 |
| ఎల్.బి.నగర్ | :9182777707 | శేరిలింగంపల్లి | :9182777746 |
| మలక్‌పేట్ | :9182777693 | తార్నాక | :9182777697 |
| మహేశ్వరం | :9182777703 | మల్కాజ్‌గిరి | :9182777702 |

బంజారాహిల్స్: 8096677689, 9848077857



బ్యాంక్ ఆఫ్ బరోడా

Bank of Baroda

ROSARB - రాజమండ్రి

5వ అంతస్తు, 36-7-14, కొందూరు స్క్వేర్, ఇన్నీస్‌పేట, రాజమండ్రి-533102 ఆం.ప్ర, ఫోన్ నెం.0883-2490509, ఇ-మెయిల్ : sarrjy@bankofbaroda.com

**అమ్మకపు ప్రకటన (30 రోజుల నోటీసు)**

(రూల్ 8(6) సర్ఫేసి చట్టం 2002 ప్రకారం)

**ఋణగ్రహీతలు : మెస్సర్స్ విజన్ ఎడ్యుకేషనల్ సొసైటీ,**
డి.నెం.3-247/1, వేణుగోపాలపురం, రావ్ బిల్డింగ్స్ సమీపాన, కాతేరు పంచాయితీ, రాజమండ్రి రూరల్ మండలం, తూ॥గో॥జిల్లా, రాజమండ్రి-533101.
**మెస్సర్స్ విజన్ ఎడ్యుకేషనల్ సొసైటీ,**
**ప్రాతినిధ్యం వహిస్తున్న సెక్రటరీ శ్రీ బొరుసు సత్య వెంకట శ్రీనివాస్, తండ్రి : శ్రీ నాగేశ్వరరావు,**
డి.నెం.3-347/2, వేణుగోపాలపురం, రావ్ బిల్డింగ్స్ సమీపాన, కాతేరు పంచాయితీ, రాజమండ్రి రూరల్ మండలం, తూ॥గో॥జిల్లా, రాజమండ్రి-533101.
**మెస్సర్స్ విజన్ ఎడ్యుకేషనల్ సొసైటీ, ప్రాతినిధ్యం వహిస్తున్న సెక్రటరీ శ్రీ బొరుసు సత్య వెంకట శ్రీనివాస్, తండ్రి : శ్రీ నాగేశ్వరరావు,** ఫ్లాట్ నెం.303, అశోక్ బాదం అపార్ట్‌మెంట్స్, రోడ్ నెం.4, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. తెలంగాణ.
**హామీదారులు : మెస్సర్స్ ప్రజ్ఞ రివర్ బ్రిడ్జ్ డెవలపర్స్ లిమిటెడ్ (మునుపటి మెస్సర్స్ విజన్ హైట్స్ ప్రైవేట్ లిమిటెడ్),** 305, 3వ అంతస్తు, టొపాజ్ బిల్డింగ్, అమృతహిల్స్, పంజాగుట్ట, హైదరాబాద్-500082, తెలంగాణ.
**మెస్సర్స్ ప్రజ్ఞ రివర్ బ్రిడ్జ్ డెవలపర్స్ లిమిటెడ్ (మునుపటి మెస్సర్స్ విజన్ హైట్స్ ప్రైవేట్ లిమిటెడ్),** గైట్ కాలేజ్ ఎదురుగా, చక్రద్వారబందం, రాజానగరం మండలం, తూ॥గో॥జిల్లా, రాజమండ్రి-533296, తూ॥గో॥జిల్లా,
**శ్రీ బొరుసు సత్య వెంకట శ్రీనివాస్, తండ్రి : శ్రీ నాగేశ్వరరావు,** ఫ్లాట్ నెం.303, అశోక్ బాదం అపార్ట్‌మెంట్స్, రోడ్ నెం.4, బంజారాహిల్స్, హైదరాబాద్-500034, తెలంగాణ.
**శ్రీ బొరుసు సత్య వెంకట శ్రీనివాస్, తండ్రి : శ్రీ నాగేశ్వరరావు,**
డి.నెం.3-347/2, వేణుగోపాలపురం, రావ్ బిల్డింగ్స్ సమీపాన, కాతేరు పంచాయితీ, రాజమండ్రి రూరల్ మండలం, తూ॥గో॥జిల్లా, రాజమండ్రి-533101.
**శ్రీ బొరుసు సత్య వెంకట శ్రీనివాస్, తండ్రి : శ్రీ నాగేశ్వరరావు,**
డి.నెం.4-2-6, రోటరీ నగర్, శ్రీనగర్ కాలనీ, ఖమ్మం-507002, తెలంగాణ.
**శ్రీమతి బొరుసు ఇందిర ప్రియదర్శిని, భర్త : శ్రీ బొరుసు సత్య వెంకట శ్రీనివాస్,** ఫ్లాట్ నెం.303, అశోక్ బాదం అపార్ట్‌మెంట్స్, రోడ్ నెం.4, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. తెలంగాణ.
**శ్రీమతి బొరుసు ఇందిర ప్రియదర్శిని, భర్త : శ్రీ బొరుసు సత్య వెంకట శ్రీనివాస్,**
డి.నెం.4-2-6, రోటరీ నగర్, శ్రీనగర్ కాలనీ, ఖమ్మం-507002, తెలంగాణ.
**శ్రీమతి పుప్పాల రత్నకుమారి, భర్త : బృందావనం లక్ష్మీ ప్రభాకర్,** అక్షయ ఎన్‌క్లేవ్, జయశ్రీ గార్డెన్స్, రోడ్ నెం.3, రాజమండ్రి-533103, తూ॥గో॥జిల్లా, ఆం.ప్ర.,
**శ్రీమతి పుప్పాల రత్నకుమారి, భర్త : బృందావనం లక్ష్మీ ప్రభాకర్,** ఎఫ్-6, స్టోన్ వాలీ (గేటెడ్ కమ్యూనిటీ), రోడ్ నెం.3, బంజారాహిల్స్, హైదరాబాద్-500034, తెలంగాణ.
**శ్రీ బృందావనం లక్ష్మీ ప్రభాకర్, తండ్రి : నాగేశ్వరరావు,** ఎఫ్-6, స్టోన్ వాలీ (గేటెడ్ కమ్యూనిటీ), రోడ్ నెం.3, బంజారాహిల్స్, హైదరాబాద్-500034, తెలంగాణ
**అమ్మా/అయ్యా !**

విషయం : **SARFAESI Act, 2002 నందు చెప్పబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని రూల్ 8(6) ప్రకారం జారీచేసిన 30 రోజుల నోటీసు**

నేను **బ్యాంక్ ఆఫ్ బరోడా, హుకుంపేట బ్రాంచ్** వారి తరుపున మీకు తెలియజేయునది ఏమనగా **హుకుంపేట బ్రాంచ్** యొక్క అధీకృత అధికారిగా ఈ దిగువ చెప్పిన తేదీల నందు ఈ దిగువ చెప్పిన సంబంధిత ఋణము యొక్క ఖాతాల ఋణగ్రహీత / తనఖాదారు మరియు హామీదారులను దిగువ చెప్పబడిన బకాయి మొత్తములను తిరిగి చెల్లించవలసినదిగా మిమ్ములను కోరుతూ డిమాండ్ నోటీసు జారీచేసినారని మీకు తెలియును.

తదుపరి **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారి తరుపున ప్రాతినిధ్యం వహిస్తూ **హుకుంపేట బ్రాంచ్** యొక్క అధీకృత అధికారిగా తమకు చెల్లించవలసిన బకాయిలు కొరకు సదరు యాక్టులోని సెక్షన్ 13(4) ప్రకారం సెక్యూర్డు ఆస్తులను **స్వాధీనం** చేసికొన్నారు మరియు సంబంధిత తేదీలలో సర్ఫేసి యాక్టు ప్రకారం స్వాధీనత ప్రకటనను స్థానిక వ్యవహారిక భాషలోను మరియు ఇంగ్లీష్ వార్తాపత్రికలలో ప్రచురించినారు.

అందుచే సదరు యాక్టు నిబంధనల ప్రకారం 30 రోజుల నోటీసును, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని రూలు 8(6) ప్రకారం అమ్మకంనకు ముందస్తు నోటీసును దిగువ తెలిపిన తేదీలలో చెల్లించవలసిన బకాయి మొత్తంను చెల్లించ వలసినదిగా కోరుతూ జారీచేయుచున్నాము.

ఇందుమూలముగా మీ అందరికి ఆఖరిసారిగా దిగువ తెలిపిన బకాయి సొమ్ము మొత్తం మరియు బకాయి మొత్తములు పూర్తిగా వసూలు అగునంతవరకు ఛార్జీలు, ఇతర ఖర్చులు ఏవైనా ఉంటే ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించుటకు మరియు ఆస్తులను బ్యాంకు నుండి విడిపించుకొనుటకు అవకాశము ఇచ్చినాము. అట్లు చేయుటలో విఫలమైనచో దిగువ ఏదైనా పద్ధతిలో ఆస్తులు అమ్మకం చేయబడును.
ఎ) ఇదేవిధమైన ఆస్తులతో వ్యవహరించు వారు లేదా ఆస్తులను కొనుగోలు చేయుటయందు ఆసక్తిగల వారి నుండి కొటేషన్‌లు ఆహ్వానించుట; లేదా
బి) ప్రజలనుండి టెండర్లు ఆహ్వానించుట; లేదా
సి) ఇ-పద్ధతితో సహా బహిరంగ వేలం నిర్వహించుట; లేదా
డి) ప్రైవేట్ ట్రీటీ
సదరు యాక్టు / లేదా ఏదైనా అమలులో ఉన్న చట్టం ప్రకారం బ్యాంకు వారికి గల హక్కులకు భంగం లేకుండా ఎటువంటి పక్షపాతం లేకుండా ఈ నోటీసు జారీచేయబడినది.

| సౌకర్యం వివరములు | డిమాండ్ నోటీసు తేది | స్వాధీనత తేది | స్వాధీనత నోటీసు ప్రచురణ తేది | తేది.31.03.2021 నాటికి చెల్లించాల్సిన మొత్తం బకాయి మరియు వడ్డీ + ఏదైనా ఉంటే తిరిగి చెల్లించే వరకు ఛార్జీలు |
|---|---|---|---|---|
| టెర్మ్‌లోన్ 16720600003700 రూ.450.00 లక్షలు | 01.09.2015 | 29.02.2016 | 04.03.2016 | మొత్తం రూ.1,45,43,113/- + తేది.01-07-2012 నుండి వడ్డీ+ ఏదైనా ఉంటే తిరిగి చెల్లించే వరకు ఛార్జీలతో సహా. |

**స్థిరాస్తి వివరములు**

**రంగారెడ్డి జిల్లా, నారపల్లి సబ్ రిజిస్ట్రార్ వారి కార్యాలయం వద్ద (అమ్మకపు డీడ్ దస్తావేజు నెం.2247, తేది.19-05-2008) శ్రీ బొరుసు సత్య వెంకట శ్రీనివాస్, తండ్రి : నాగేశ్వరరావు గారి ఆస్తి. ఎమ్ఒఇ (దస్తావేజు నెం.1543/2010, తేది.30.07.2010)**
రంగారెడ్డి జిల్లా, ఘట్‌కేసర్ మండలం, చౌదరిగూడ గ్రామ పంచాయితీ, కొర్రెముల గ్రామం, చౌదరిగూడ శివారు, సర్వే నెం.843/భాగంలో ఎకరా.0.25 ½ గుంటల విస్తీర్ణం గల భూమి అన్ని అనుభోక్త హక్కులతో సహా. **హద్దులు : తూర్పు :** యజమానుల భూమి, **దక్షిణం:** శ్రీ విటల్ రెడ్డి మరియు ఇతరుల వ్యవసాయ భూమి, **పడమర :** శ్రీ పి.బుద్దారెడ్డి గారి వ్యవసాయ భూమి, **దక్షిణం :** యజమానుల భూమి

తేది : **27.10.2023**
ప్రదేశం : రాజమండ్రి

సం/- అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా